# మానవ వికాస వేదిక

# తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు

నాస్తిక వెంకన్న & విక్రమ్ నాస్తిక్ స్మారక సభావేదిక

స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ మీటింగ్ హాల్,

యూనివర్సిటీ సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజ్, సుబేదారీ , హనుమకొండ

2022, జూన్ 11,12 తేదీలలో

******

## స్వాగతోపన్యాసం

మిత్రులారా!

తెలంగాణ ఒక ప్రత్యేక రాష్ట్రం గా ఏర్పడిన తరువాత , మానవ వికాస వేదిక నిర్వహిస్తున్న ఈ 4 వ మహాసభలకు విచ్చేసిన మీ అందరికీ పేరు పేరునా స్వాగతం పలుకుతున్నాను.18 సంవత్సరాల ఉద్యమ చరిత్ర కలిగిన ఈ సంస్థ,ఈ రోజు, మా హనుమకొండ పట్టణంలో ఈ మహాసభలను జరుపుకొంటూ,మిమ్మల్ని కలుసుకునే అవకాశం కల్పించి నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. అందుకు గాను ఈ మహాసభల నిర్వాహకులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

మానవ వికాస వేదిక , మతానికి ప్రత్యామ్నాయంగా ఉండే , మానవ వాదాన్ని ప్రజల్లో ప్రచారం చేస్తున్న సంస్థ. ప్రపంచమంతటా ఇపుడు మానవవాద భావజాలం వేగంగా వ్యాపిస్తున్నది. అన్ని దేశాలలో,ప్రజాస్వామ్యాన్ని, లౌకిక తత్వాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని, మానవహక్కుల స్పృహను ప్రచారం చేస్తూ ,సర్వమానవ సమతా భావన ను ప్రజలలో వ్యాప్తి చేస్తున్నది. అంతర్జాతీయంగా 60 దేశాలలో,180 సంస్థల కు సమాఖ్య సంస్థగా ఉన్న “హ్యూమనిస్ట్స్ ఇంటర్నేషనల్” లోను, ఇండియాలో 85 కి పైగా సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న భారత హేతువాద సంఘాల సమాఖ్య (FIRA) లోను, సభ్యత్వం కలిగి కీలక పాత్రను పోషిస్తున్న మానవ వికాస వేదిక, ఒక తెలంగాణ సమాజాన్ని భావజాలపరంగా అభివృద్ధి పథంలో నడిపించటానికికట్టుబడి ఉన్నదని నేను భావిస్తున్నాను.

2004,సెప్టెంబర్,4 న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ లో ఆవిర్భవించిన ఈ సంస్థ, అనేక ప్రజా చైతన్య కార్య క్రమాలను చేపట్టింది. మానవీయ విలువలను, ,పర్యావరణ పరిరక్షణను, మహిళా సాధికారత ఆవశ్యకతను చాటుతూ కొన్ని జాగృత కార్యక్రమాలను చేసింది.భారత రాజ్యాంగ విశిష్టతను తెలుపుతూ, పౌరుల ప్రాధమిక హక్కుగా ఉన్న భావ ప్రకటనా స్వేచ్ఛ కున్న విలువను తెలియజెప్పింది. విద్యార్థులలో గణితం, భౌతిక, రసాయన శాస్త్రాలపట్ల ఆసక్తిని పెంచే ప్రతిభాపరీక్షలను నిర్వహించి, బాలమేధావులను గుర్తించి వారికి పౌర సన్మానం చేయించింది. మూఢనమ్మకాల తో కుటుంబం లోని సభ్యులంతా ఆత్మహత్యలకు పూనుకుంటున్న దుస్థితిని పునరావృతం కానివ్వకుండా చేయటానికి, ప్రజల మనసులలో మంత్రాల పట్ల, మంత్రగాళ్ల పట్ల ఉన్న అర్థంలేని భయాన్ని తొలగించటానికి జిల్లాలలో “వైజ్ఞానిక చైతన్యయాత్ర” లనుజరిపింది. వాస్తు, జ్యోతిష్యం,న్యూమరాలజీ, రంగురాళ్ళు,జాతకాలు వంటి మూఢనమ్మకాలతో ప్రజలు ఆర్థికంగా, మానసికంగా ఎలా నష్టపోతున్నారో తెలుపుతూ తెలుగురాష్ట్రాలలోని మిత్ర సంఘాలతో కలసి ఐక్యవేదికల ద్వారా విస్తృత ప్రచారం గావించింది. ఇలాంటి మూఢనమ్మకాలు తెలంగాణ లో ఉన్నంతకాలం, సాంస్కృతిక అభివృద్ధి ఉండదని ఎంచి,